క్లుప్తంగా

ఆశ్రమ నిర్వాహకుడికి అక్కినేని పురస్కారం



పురస్కారం అందుకుంటున్న చందు

మార్టూరు: మార్టూరులో అమ్మ అనాథ ఆశ్రమం నిర్వహిస్తున్న గుంటుపల్లి చందు ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో అక్కినేని పురస్కారం అందుకున్నారు. శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి ఉత్సవాల నిర్వాహణలో భాగంగా అనాథ ఆశ్రమంతో అనాథలకు సేవలందిస్తున్న ఆశ్రమ నిర్వాహకుడు గుంటుపల్లి చందుకు అక్కినేని స్మారక పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో వల్లూరు ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరాజు, దైవజ్ఞశర్మ, ప్రముఖ రచయిత్రి రాధా కుసుమ, సినీ, టీవీ కళాకారులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

చీరాల టౌన్: విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో రాణిస్తే శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఏకాగ్రత పెంపొందుతుందని చీరాల భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ బీ శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 4, 5 తేదీల్లో విజయవాడలోని రైల్వే ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించిన 22వ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో విద్యార్థులు విశేష ప్రతిభచూపి పతకాల పంట పండించారు. ఈసందర్భంగా సోమవారం స్కూల్‌లో నిర్వహించిన అభినందన సభ నిర్వహించారు. పోటీల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో పతకాలు సాధించిన విద్యార్థులను, కోచ్‌లను సత్కరించారు. ప్రథమ స్థానంలో 10 మంది, ద్వితీయ స్థానంలో 8 మంది, తృతీయ స్థానంలో ఇద్దరు పతకాలు సాధించడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని



అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, దక్షిణాయనం, ఆశ్వీజ మాసం, మాఘ నక్షత్రం దశమి తిథి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర సోమవారం తెలిపారు. క్షేత్రప్రాధాన్యం ఉన్న మంగళవారం ఆంజనేయ స్వామికి ఇష్టమైన ఆకు పూజచేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని చెప్పారు. ఉదయం బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. స్వామివారి ఉత్సవమూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు సువర్చలా సహిత దక్షిణాభిముఖ ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

నిల్వ ఉంచిన దీపావళి మందులు స్వాధీనం

అద్దంకి రూరల్: అనుమతులు లేకుండా గోడౌన్‌లో నిల్వ ఉంచిన దీపావళి మందులను ఎస్సైలు సునీల్, వెంకటేశ్వర్లు స్వాధీన పరుచుకున్నారు. మంగళవారం రాత్రి అందిన సమాచారం మేరకు స్థానిక విజయలక్ష్మీ హాలు సమీపంలోని గోడౌన్‌పై ఎస్సైలు దాడి చేయగా అనుమతి లేకుండా నిల్వ ఉంచిన రూ. 2.5 లక్షల విలువ గల దీపావళి మందులను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు.

సబ్సిడీపై పప్పుశనగలు

బల్లికురవ: ప్రభుత్వం రబీలో పప్పుశనగ సాగుకు 40 శాతం సబ్సిడీపై అందజేస్తున్న విత్తనాలకు రైతులు ఆర్బీకేలో రిజిస్టేషన్ చేసుకోవాలని వ్యవసాయాధికారిణి ఎస్‌వీ కుమారి సోమవారం తెలిపారు. తొలివిడతగా జేజీ-11 విత్తనాలకు కొణిదెన, పెద అంబడిపూడి, వేమవరం, బల్లికురవ, నక్కబొక్కలపాడు, గుంటుపల్లి, వలాపల్లి, కొమ్మినేనివారిపాలెం, కొప్పరపాడు ఆర్బీకేలకు 180 కింటాళ్లకు దరఖాస్తు పెట్టామని, క్వింటాల్ రూ. 8,100 కాగా రైతులు రూ.4860 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. రెండో విడతలో మిగిలిన ఆర్బీకేలతో కలిపి 300 క్వింటాళ్ల కోసం అర్జీ పెట్టామని కుమారి వివరించారు.

రైలు నుంచి జారిపడి అస్సాం వాసికి గాయాలు

చీరాల రూరల్: రైలు నుంచి జారిపడిన ఘటనలో అస్సాం వాసికి తీవ్ర గాయాలయ్యాయి. ఈఘటన సోమవారం చీరాల-వేటపాలెం రైల్వే స్టేషన్ల మధ్య చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. అస్సాం రాష్ట్రానికి చెందిన ఖాన్ అనే వ్యక్తి కేరళ నుంచి అస్సాంకు రైలులో వెళుతున్నాడు. ఈ క్రమంలో చీరాల-వేటపాలెం రైల్వే స్టేషన్ల మధ్య రైలు నుంచి జారిపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. సమాచారం అందుకున్న 108 వాహన సిబ్బంది బాధితుడిని చికిత్స నిమిత్తం చీరాల ప్రభుత్వా సుపత్రికి తరలించారు.

ప్రజా సంకల్పయాత్ర చారిత్రాత్మకం

- ఎమ్మెల్సీ సునీత, శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య
- ఘనంగా వైఎస్సార్‌కు నివాళులు
- ప్రజా సంకల్పయాత్రకు ఆరేళ్లు



అద్దంకి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కృష్ణచైతన్య



చీరాలలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ సునీత



చీరాలలో కేక్ కట్ చేస్తున్న దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర

చీరాల: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర ప్రారంభించి ఆరేళ్లు పూర్తయ్యాయని, చరిత్ర పుటల్లో నిలిచిన రోజు అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. ప్రజా సంకల్పయాత్ర ప్రారంభించి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం ఆమె నివాసంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. రాష్ట్రంలో ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి భరోసా కల్పించేందుకు ప్రజా సంకల్పయాత్రను సాగించారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారన్నారు. ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అందించి వారి సంక్షేమం కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో పార్టీ విజయానికి అందరూ కృషి చేసి ఆయనను మరలా ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బుర్ల సుబ్బారావు, గుమ్మడి ప్రకాష్, అవ్వారు ఆదినారాయణ, శ్రీను, ఎ.నారాయణ, మునగాల గిరి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్ర తిరగ రాసిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్పయాత్రకు ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా వైఎస్సార్ సీపీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పార్టీ నాయకులు దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలల వేసి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్ర పూర్తి చేసి ఆరేళ్లు పూర్తయిందన్నారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర ఒక చారిత్రిక ఘట్టమని, చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి పట్టం కట్టి ప్రజారంజక పాలన అందించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అర్బన్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాస్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, పార్టీ పట్టణ అధ్యక్షులు-1 కోండ్రు బాబ్జి, వేటపాలెం మండల అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, ఆర్‌బీకే చైర్మన్లు కావూరి రమణారెడ్డి, పల్లపోలు శ్రీనివాసరావు, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరి వాసు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాలకు అండగా సీఎం జగన్..

అద్దంకి రూరల్: సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర ఒక చరిత్రగా నిలుస్తుందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. సోమవారం సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర ప్రారంభించి ఆరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కృష్ణచైతన్య అద్దంకి 20వ వార్డులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ జగనన్న సుదీర్ఘ పాదయాత్రలో 'నేను ఉన్నాను.. నేను విన్నాను' అని ప్రజల కష్టాలను తెలుసుకుని ముఖ్యమంత్రి అయిన వెంటనే సంక్షేమ పథకాలను అందజేస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారన్నారు. కరోనా సమయంలో దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఇచ్చిన హామీలనే కాకుండా మాట ఇవ్వని హామీలను కూడా ప్రజలకు అందజేశారన్నారు. జగనన్న పాదయాత్రతో బలహీన వర్గాల రాత మారిందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కాకాని రాధకృష్ణమూర్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ దేసు పద్మేష్, అవిశెన ప్రభాకరరెడ్డి, సందిరెడ్డి రమేష్, కొల్లా భువనేశ్వరీ, చిన్ని శ్రీమన్నారాయణ, వార్డు కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గొన్నారు.



చీరాలలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యం..

వేటపాలెం: సామాజిక న్యాయం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వల్లే సాధ్యమైందని దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర అన్నారు. సోమవారం పందిళ్లపల్లిలో కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రజా సంకల్పయాత్ర ఆరేళ్లయిన సందర్భంగా కేక్ కట్ చేసి పంచి పెట్టారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో ప్రాధాన్యత కల్పించిన ఏకైక నాయుడు జగనన్న మాత్రమే అని గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సగ్రం లవకుమార్, నాసిక కోటిలింగం, గౌరాబత్తిని శంకరావు, రామూర్తి నాయుడు, అసోది వెంకట స్వామిరెడ్డి, భాస్కర్ యాదవ్, బీరక సురేష్, మన్మథరావు, పన్నెం సుబ్రహ్మణ్యం వెంకట సుబ్బారావు, బ్రహ్మం, బట్ట శివ, అంజిరెడ్డి, స్టాలిన్, యశ్వంతరావు, పాల్గొన్నారు.

జనం గుండెల్లో జగన్..

పర్చూరు (చినగంజాం)/యద్దనపూడి: ప్రజా సంకల్పయాత్ర మొదలై నేటికి ఆరేళ్ల పూర్తయ్యాయని ఒక్కో అడుగుతో ముందుకు సాగిన జగన్ జనం గుండెల్లో చెరగని ముద్ర వేశారని పర్చూరు మండల కన్వీనర్ కఠారి అప్పారావు అన్నారు. ప్రజా సంకల్పయాత్ర ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ఒంటరిగా బయలుదేరిన జగన్‌కు కోట్లాది మంది అభిమానులు తోడయ్యారని, పాదయాత్ర సమయంలో జగన్ మోహనరెడ్డి అనేక మంది ప్రజల కష్ట సుఖాలను తెలుసుకున్నారని, వారి కష్టాలను ఎలక్షన్ మేనిఫెస్టోలో పొందుపర్చారన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ బాబుల్లా, చినగంజాం మండల కన్వీనర్ ఎం నాగేశ్వరరెడ్డి, మార్టూరు మండల కన్వీనర్ పఠాన్ కాలేషవలి, నాయకులు గడ్డం మస్తాన్‌వలి, కుంచనపల్లి రమేష్, నూతలపాటి బలరాం, మల్లా శ్రీను, అడపా సుధాకరరెడ్డి, షేక్ కాలేషా, కే చిన్నయ్య,వైరామకృష్ణ, జీ మహేష్, కురాకుల ఇస్సాక్, జూపూడి రోశయ్య, నరసింహరావు, లంకాశివ, కొల్లా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

➤ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిపక్ష హోదాలో చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర చరిత్ర సృష్టించిందని నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు అన్నారు. మండల కేంద్రం యద్దనపూడి ఎస్సీ కాలనీలో ప్రజా సంకల్పయాత్ర ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకునేందుకు ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేసి సీఎం జగనన్న ప్రజల కష్టాలను తెలుసుకున్నారన్నారు. అధికారం వచ్చిన తరువాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 98 శాతం అమలుచేసి మాటతప్పని, మడమతిప్పని నేతగా గుర్తింపు పొందారని కొనియాడారు. కార్యక్రమంలో యద్దనపూడి, పర్చూరు ఎంపీపీలు పులగం రజనీ, మేకా అనంత కుమారి, వైస్ ఎంపీపీ ఐమాల శ్యాంసన్, నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గేరా రవీంద్రనాథ్ ఠాగూర్, యద్దనపూడి మాజీ సొసైటీ అధ్యక్షుడు నల్లపునేని వీరయ్య, మున్నంగి బసివిరెడ్డి, తనుబొద్ది వీరారెడ్డి, మున్నంగి వీరయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కృష్ణచైతన్య, నాయకులు



చీరాలలో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు



పర్చూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న యద్దనపూడి ఎంపీపీ రజనీ

పంట పొలాలకు ప్రాణం పోసిన వర్షం



పంగులూరులో కురుస్తున్న వర్షం



మార్టూరు పొలాల్లో నిలిచిన నీరు

- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు

జే.పంగులూరు: గత రెండు రోజుల కురుస్తున్న తేలిక పాటి వర్షాలు పంటలకు ప్రాణం పోసినట్లయింది. ప్రస్తుతం మండలంలో ఖరీఫ్ సీజన్‌కు గాను 2500 ఎకరాల పైచిలుకు మిర్చి, 1200 ఎకరాలల్లో మినుము, 150 ఎకరాల మేర మొక్కజొన్న, 100 ఎకరాల మేర పత్తి సాగు చేస్తున్నారు. గత రెండు నెలలుగా సరైన వర్షాలు లేక పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. అయితే రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో రైతులకు ఆశలు చిగురించాయి. ప్రస్తుతం కురిసిన వర్షాలకు రైతులు శనగ పట వేసేందుకు సిద్ధం అవుతున్నారు. వేసిన మిర్చి పంటకు ఎరువులు వేసే పనిలో రైతులు నిమగ్నం అయ్యారు.

వేటపాలెం: నియోజకవర్గ పరిధిలో సోమవారం కురిసిన వర్షాలు వరి, వేరుశనగ పంటలకు ప్రాణం పోసింది. చీరాల, వేటపాలెం మండలాల్లో కొమ్మమూరు ఆయకట్టు పరిధిలో దాదాపు 20 వేల ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేశారు. అయితే కెనాల్‌లో సాగు నీరు అందక పోవడం, మరొక పక్కన వర్షాభావ పరిస్థితులతో పైర్లు ఎండే పర్థితి ఏర్పడింది. ఇదే విధంగా మరో రెండు రోజుల పాటు వర్షాలు కొనసాగితే తమ పంటలకు కొంత మేర ఉపశమనం దొరుకుతుందని రైతుల చెప్తున్నారు.

బస్సుజాతా జయప్రదం చేయాలి

అద్దంకి రూరల్: సీపీఎం ఆధ్వర్యంలో గత నెల 30న కర్నూలు జిల్లా ఆదోని నుంచి ప్రారంభమైన బస్సు జాతా మంగళవారం అద్దంకి చేరుకుంటున్న సందర్భంగా స్థానిక భవాని సెంటర్‌లో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం నాయకుడు తంగిరాల వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

చేపల చెరువుల వేలం వాయిదా



రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్పీవో హనుమంతరావు

సంతమాగులూరు (అద్దంకి): అధికారులు పనులు చేయడంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని డీఎల్పీవో హనుమంతరావు అన్నారు. గ్రామంలో సోమవారం నిర్వహించిన రెండు చేపల చెరువుల వేలం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అటెండెన్స్ రిజిస్టర్‌ను పనుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వేలం పాటను ప్రారంభించినా పాట పాడటానికి ఎవరూ రాకపోవడంతో వేలం పాటను వాయిదా వేశారు. మరో రోజు నిర్వహిస్తామని, ఆ తేదీని త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శివ రామ ప్రసాద్, సర్పంచ్ ముప్పాల గోవిందమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా ధర్మప్రచార వారోత్సవాలు



ధర్మ ప్రచార వారోత్సవాల్లో పాల్గొన్న భక్తులు

యద్దనపూడి: శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నుంచి బయలుదేరిన ధర్మప్రచార రథం సోమవారం మండలంలోని యనమదల గ్రామంలోని సీతారామస్వామి వీరాంజనేయ స్వామి దేవస్థానానికి చేరుకుంది. ఈ సందర్భంగా రాజుపాలెం నుంచి డేగరమూడి మీదుగా యనమదల చేరుకున్న ప్రచార రథానికి ఆయా గ్రామాల ప్రజలు హారతులు, మేళతాళాలతో అఖండ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకుడు దీవి మురళికృష్ణ ఆధ్వర్యంలో స్వామివారికి సింధూరంతో సహస్త్ర నామార్చన, సామూహిక ఆకుపూజలు నిర్వహించారు. సుమారు 500 మంది దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవదాయ, ధర్మదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ తల్లాప్రగడ సుభద్ర, ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ శైలేంద్ర, ఈఓ మల్లవరపు నాగయ్య, ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త నిమ్మరాజు శేషుకుమార్, ఆయా గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు వైదనకు ధర్మ ప్రచార రథం..

బల్లికురవ: శింగరకొండ దేవస్థానం నుంచి ధర్మ ప్రచారారోత్సవ రథం మంగళవారం వైదన గ్రామంలోకి ప్రవేశిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ మేడా జయలక్ష్మీ, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు మేడా శివదుర్గా సోమవారం తెలిపారు. గ్రామంలో వేంచేసి ఉన్న రామలింగేశ్వరస్వామి, చెన్నకేశవ స్వామి దేవస్థానాలకు జ్యోతి ప్రజ్వలన సింధూరంతో సహస్ర నామార్చన, ఆకు పూజలు, సాయత్రం జల హారతి, రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

9 నుంచి 'మా నమ్మకం నువ్వే జగనన్న'



మాట్లాడుతున్న ఎంపీడీఓ లక్ష్మీనారాయణ

కారంచేడు: ఈనెల 9వ తేదీ నుంచి మండలంలోని గ్రామాల్లో నిర్వహించే మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఆయా గ్రామాల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో కృషి చెయ్యాలని ఇన్‌చార్జ్ ఎంపీడీవో పీ లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం ఆయన మండల పరిషత్ సమావేశ హాలులో నిర్వహించిన గ్రామ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 9న కారంచేడు-1 సచివాలయం పరిధిలోను, 10వ తేదీన కారంచేడు-2, 14వ తేదీన కారంచేడు-3, 15వ తేదీన స్వర్ణ-1, 16న స్వర్ణ-2, 17న తిమిడెదపాడు, 20న ఆదిపూడి, 21న దగ్గుబాడు, 22న జరుబులవారిపాలెం, 23న కొడవలివారిపాలెం గ్రామ సచివాలయాల పరిధిలో జరిగే కార్యక్రమాలను విజయవంతం చెయ్యాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రమేష్‌బాబు, కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

చెరువు విషయమై అసత్య ప్రచారాలు హేయం



మాట్లాడుతున్న సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులు

పర్చూరు (చినగంజాం): కొందరు రాజకీయ నాయకులు తాము రాజకీయ లబ్ధిపొందాలని గ్రామంలో చెరువు నింపుతున్నామని అబద్దాలు ఆడుతూ ప్రచారం చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని దేవరపల్లి సర్పంచ్ పలతోటి లాజర్, జూపూడి రోశయ్య, పత్తిపాటి వెంకన్న, కాపు శ్రీనివాసరావు తదితరులు పేర్కొన్నారు. స్థానిక విలేకరులతో సోమవారం వారు మాట్లాడుతూ వాస్తవానికి దేవరపల్లి గ్రామంలోని చెరువుకు తమ సొంత ఖర్చులతో నీరు నింపుతున్నామని అబద్దాలతో ప్రచారం చేసుకుంటున్న టీడీపీ నాయకుల తీరు సిగ్గుచేటన్నారు. వాస్తవానికి చెరువు నింపటంలో వారి స్వార్థం ఉందని, అక్కడ ఉన్న వీరన్న కుంట సమీపంలో వారి పొలాలున్నాయని, మిరప, పొగాకు సాగు చేసుకుంటున్నారన్నారు. భవిష్యత్‌లో వారి పొలాలకు నీటి అవసరత కోసం చేసుకుంటున్న పని అని, దానికి తాము ప్రజా సేవ చేస్తున్నామని అబద్ధపు మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. అది కూడా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అని చెప్పటం హాస్యాస్పదం అని అన్నారు. కార్యక్రమంలో వారితో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాడి రైతులకు మంచి పథకాలు

చీరాల టౌన్: పాడి రైతులు, పశుపోషకుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈపురుపాలెం పశువైద్యురాలు పావని సూచించారు. సోమవారం మండలంలోని ఈపురుపాలెం పశువైద్యశాలలో వైఎస్సార్ పశుపోషణపై గ్రామంలోని పశుపోషకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ పశునష్ట పరిహారం, జగనన్న పాల వెల్లువ, జగనన్న జీవక్రాంతి పథకాలతో పాటుగా వైఎస్సార్ చేయూత ద్వారా మహిళలకు ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు పంపిణీ చేసి మహిళల ఆర్థికాభివద్ధికి కృషి చేస్తున్నారన్నారు. పాడి రైతులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని పశువులు, గొర్రెలు, జీవాల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు సూచించారు. సమావేశంలో గ్రామంలోని రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.

పకడ్బందీగా స్వామిత్వ సర్వే



మాట్లాడుతున్న ఎంపీడీఓ కృష్ణకుమారి

యద్దనపూడి: ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అధికారులు క్షేత్రస్థాయికి తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ కృష్ణకుమారి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. స్వామిత్వ సర్వే, జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో శానిటేషన్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ శ్రీనివాసరావు, ఆయా గ్రామాల పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పథకాల జాబితా ప్రదర్శించాలి



బల్లికురవలో మాట్లాడుతున్న ఎంపీడీవో

బల్లికురవ: ప్రభుత్వ పథకాలకు సంబంధించి సచివాలయాల వారీగా జాబితాను బోర్డుల ఏర్పాటుతో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి 9వ తేదీ నుంచి షెడ్యూల్డ్ ప్రకారంగా నిర్వహించాలని ఎంపీడీవో రాంబాబు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక పరిషత్ కార్యాలయంలో 20 సచివాలయాలోని, సెక్రటరీలు వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి సమావేశంలో షెడ్యూల్ ప్రకటించారు. 9వ తేదీన బల్లికురవ, 10 తేదీన ఉప్పుమాగులూరు-1, 14న ఉప్పుమాగులూరు-2, 15న కొప్పరపాడు, 16 ఎస్ఎల్ గుడిపాడు, 17 చెన్నుపల్లి, 20 కొమ్మినేనివారిపాలెం, 21 అంబడిపూడి, 22 గుంటుపల్లి 23 కొణిదెన గ్రామ సచివాలయాలలో జరిగే కార్యక్రమాలను విజయవంతం చెయ్యాలని కోరారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431
చీరాల డివిజన్
90101 55593 (చీరాల)
Office mail : sakshiongads@gmail.com